క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రామన్నపేట: మండలంలోని లక్ష్మాపురం సబ్ స్టేషన్‌లో మరమ్మతుల బుధవారం మధ్యాహ్నం 1గంట నుంచి సాయంత్రం 6గంటల వరకు సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ ఎం.కోటేశ్వర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

చట్టాలపై అవగాహన

బీబీనగర్: చట్టాలపై అవగాహన పెంచుకోవాలని న్యాయ సేవా అధికార సంస్థ జిల్లా కార్యదర్శి మాధవిలత అన్నారు. మంగళవారం మండలంలోని గూడూరు గ్రామంలోని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. న్యాయ సలహాలకు 1098, 15100 టోల్‌ఫ్రీ నంబర్లను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో బాలల సంరక్షణ సమితి అధ్యక్షురాలు బండారు జయశ్రీ, పాఠశాల ప్రిన్సిపల్ రామకృష్ణారెడ్డి, డైరెక్టర్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఆరోపణలు మానుకోవాలి

రామన్నపేట : ఇందిరమ్మ ఇళ్ల విషయంలో బీఆర్‌ఎస్ నాయకులు ఆరోపణలు చేయడం మానుకోవాలని కాంగ్రెస్ జిల్లా నాయకుడు గంగుల వెంకటరాజిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన వెంట నాయకులు ఎండీ జమీరొద్దీన్, జినుకల ప్రభాకర్, బత్తుల కృష్ణగౌడ్, గోదాసు పృథ్వీరాజ్ ,సాల్వేరు లింగం, గుర్జాల అంజిరెడ్డి, వనం చంద్రశేఖర్, జెల్ల వెంకటేశం, మేడి శంకర్, గురుకుశివ, పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు ఏర్పాటు చేయొద్దని వినతి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పిలాయిపల్లి శివారు ప్రాంతం బండరావిరాల గ్రామ పరిధిలో గల 268 సర్వే నంబర్‌లో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయొద్దని కోరతూ డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు గొడిసె భూషణ్‌గౌడ్, కార్యదర్శి పెరుమాండ్ల దానయ్య, రైతు సంఘం అధ్యక్షుడు ద్యాగల కిష్టయ్య, మాజీ వార్డు సభ్యుడు బైండ్ల దశరథ ఉన్నారు.

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

ఆత్మకూరు(ఎం): సమ భావన సంఘాల ద్వారా ఇచ్చే రుణాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా సీపీఓ ఆడిటర్ బాలరాజు అన్నారు. మంగళవార కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఇందిరా మహిళ శక్తి సంబరాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి రచ్చ పల్లవి, ఏపీఓ కిరణ్, సీసీలు వెంకన్న, భాస్కర్, రజిత పాల్గొన్నారు.


హామీల అమలులో విఫలం

రాజాపేట : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీజేపీ కిసాన్ మో ర్చా జిల్లా అధ్యక్షుడు ఫకీర్ రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ అనితకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మేకల రమేష్, ప్రధాన కార్యదర్శి మెండు భగవాన్‌రెడ్డి, రాజు, శీలం పాపిరెడ్డి, కాయితి బాల్‌రెడ్డి, నర్సింగరావు, శంకర్, బూర్గు శేఖర్‌రెడ్డి, బూర్గు రాణి తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్ : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఖొల్లంల శ్రీధర్‌రెడ్డి, అనంతుల పాండురంగారెడ్డి, పీసరి తిరుమల రెడ్డి, చిర్ర రవీందర్, జోరుక ఎల్లేష్, భైరపాక స్వామి, మల్ల అశోక్, నాగరాజు, నాగరాజు, నర్సింహ, తిరుమల్ పాల్గొన్నారు.

గుండాల : రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ హరికృష్ణకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, పింగళి విజయభాస్కర్‌రెడ్డి, సురేష్, చంద్రశేఖర్, నాగిరెడ్డి, నాగయ్య, వివాకర్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి, రమేష్, సురేష్, కిషోర్, రామచంద్రు యాదవ్, బాలయ్య, నరేష్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సీత్లా పండుగ


నైవేద్యం తీసుకుని వెళ్తున్న మహిళలు

బొమ్మలరామారం: మండలంలోని కాండ్లకుంట తండాలో మంగళవారం సీత్లా పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా తండా వాసులు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి గుగ్గిళ్లు, పాయసాన్ని నైవేద్యంగా సమర్పించారు. కార్యక్రమంలో ధనావత్ సునీతరవీందర్ నాయక్, హర్యా, బిచ్చా, పూజారి లావుడ్యా టిక్కా పాల్గొన్నారు.

మరువలేని మహనీయుడు వైఎస్సార్

భువనగిరి : మరువలేని మహనీయుడు వైఎస్ రాజశేఖర రెడ్డి అని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు తంగళ్లపల్లి రవికుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవెస్ చిస్తీ, మున్సిపల్ మాజీ చైర్మన్లు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్, నాయకులు కుక్కదూగు సోమయ్య, ఎండీ మజహార్, పిట్టల బాలరాజు, ఈరపాక నర్సింహ, ఎండి సలావుద్దీన్, గుర్రాల శ్రీనివాస్, ఎండి లాయిక్ అహ్మద్, కైరం కొండ వెంకటేశం, రమణ, పెంట ప్రవీణ్, జంగయ్య, గ్యాస్ చిన్న, తాడూరి నర్సింహ, హమీద్, ఎండీ జలీల్, ఉపేందర్, రవీందర్‌రెడ్డి ఉన్నారు.27వ మాజీ కౌన్సిలర్ నజీమా సలాఉద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మజహార్, మాజీ కౌన్సిలర్ ఎండి లయిక్ అహ్మద్, షాదిఖాన చైర్మన్ ఎజాజ్, హమీద్, జలీల్, అఖిల్ పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కనుకుంట కొండల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు చేగూరి బాలు, నాయకులు సాల్వేరు ఉపేందర్, పిట్టల వెంకటేష్, జమ్ముల కుమార్, అసద్,జానకిరామ్ పాల్గొన్నారు.

వైఎస్సార్ పాలన ఆదర్శనీయం : ప్రభుత్వ విప్

ఆలేరు: దివంగత మహానేత, ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి పాలన ఆదర్శనీయమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో జరిగిన వైఎస్సార్ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మదర్ డెయిరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, నాయకులు బుగ్గనవీన్, కంకల ఎలెందర్, నందరాజ్ పాల్గొన్నారు.

వైఎస్సార్ రైతుల పక్షపాతి

దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర రెడ్డి రైతుల పక్షపాతి అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో గాంధీభవన్‌లో జరిగిన వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

యాదగిరిగుట్ట : పట్టణంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని మంగళవారం టీటీడీ లోకల్ అడ్వైజరీ మాజీ సభ్యుడు వడ్లోజు వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు కల్వకొలను సతీష్‌రాజ్, నందనం రాము, జీవన్‌గౌడ్, భువనగిరి నరేష్, చిందం కృష్ణ, గణేష్, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.


భువనగిరి : వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


మోత్కూరు : వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


ఆలేరు : వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జనగాం ఉపేందర్‌రెడ్డి


యాదగిరిగుట్టలో అన్నదానం చేస్తున్న వడ్లోజు వెంకటేష్, నాయకులు


భూదాన్‌పోచంపల్లి : వైఎస్ రాజశేఖర రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతిని మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేశం, భారత లవకుమార్, కొట్టం కరుణాకర్‌రెడ్డి, గ్యార సందీప్, కీర్తి సంజీవ, నల్ల నాగేశ్, కొమ్ము లక్ష్మన్, ఏజాస్, పెంట నవీన్, పెద్దల సన్నీ, కుక్క అరుణ్, చేరాల శ్రీకాంత్, గంగదేవి మహేశ్ పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, నాయకులు డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి, మలిపెద్ది మల్లారెడ్డి, మందుల సురేష్, సుంకిశాల అనిల్, బాలెంల మధు, గుండు శ్రీను, పల్లపు సమ్మయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సుర్వి నర్సింహ , నాయకులు బోయ రామచంద్రం, నల్ల నర్సింహ, ఆవుల ఏసు, కంచర్ల జంగయ్య, చాంద్‌పాష, గణేష్‌కుమార్, ప్రభాకర్, బుచ్చిరాములు, అంజిబాబు, పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్ : మండలంలోని చిన్నకొండూర్, దండుమల్కాపురం గ్రామాల్లో మంగళవారం వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు బక్క శ్రీనాథ్, నాయకులు తీగుళ్ల బాలరాజు,చింతపల్లి వెంకట్‌రెడ్డి, చంద్రయ్య, మునుకుంట్ల రాజుగౌడ్, ఎలువర్తి యాదగిరి, ఈడ్దుల విజయ్‌కుమార్, గౌస్‌ఖాన్, కృష్ణ, పిసరి యాదిరెడ్డి, బుర్ర శివకుమార్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని రామాజీపేట గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతిని నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కాంగ్రెస్ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కుండె సిద్దులు, నాయకులు మొగిలిపాక శంకర్, పంచాయతీ సెక్రటరీ రాజు, పాల సంఘం మాజీ చైర్మన్ మల్లేష్, కేశవులు, రఘుపతి, రాజు, కొమురయ్య పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండల కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోట సురేష్ , పలువురు నాయకులు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కరుణి రఘునాథరాజు, భూమండ్ల శ్రీనివాస్, బుగ్గ కొమురయ్య, కొల్లూరి యాదగిరి, ప్రదీప్, పంతంగి ఉదయ్ కిరణ్, మధు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, నాయకులు తుమ్మల నర్సిరెడ్డి, ముద్దసాని సిద్దులు, పోతగాని మల్లేశం గౌడ్, నాగం లక్ష్మారెడ్డి, బత్తిని ఉప్పలయ్య, మామిడి మోహన్‌రెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీమా నాయక్, పాశం సత్తిరెడ్డి, ఉలిపే మల్లేశం, కంకల కిష్టయ్య, చిలుగురి సత్తిరెడ్డి, బత్తిని లింగయ్య, సహదేవ, పులిపలుపుల రాములు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించినారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కరెంటోత్ శ్రీనివాస్‌నాయక్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, రహీం షరీఫ్, యాదయ్య, చిలివేరు కృష్ణ, నాగరాజు, అంజయ్య, రేవనపల్లి గోపాల్, రమేష్, సుదర్శన్ పాల్గొన్నారు.

బీబీనగర్ : మండల కేంద్రంలోని గూడూరు టోల్ ప్లాజా వద్ద మంగళవారం దివంగత వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పలువురు నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పంజాల రామాంజనేయులుగౌడ్, పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, సురకంటి సత్తిరెడ్డి, బాల్‌రెడ్డి, ఆగమయ్య, నరేందర్‌రెడ్డి, బాలకృష్ణ, పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, పోచబోయిన పరమేష, గంజి చక్రపాణి, భాస్కర్, నిమ్మల మధు, జంపాల వెంకటఅరవింద్, సాగర్ల సైదులు, కరెంటి వెంకటేశం, ప్రవీణ్, పర్నె వెంకట్‌రెడ్డి, భిక్షం, రావీటి రమేష్, నకిరేకంటి రవీందర్ పాల్గొన్నారు.


చౌటుప్పల్ రూరల్: చిన్నకొండూర్‌లో ..


యాదగిరిగుట్ట రూరల్: రామాజీపేటలో విద్యార్థులకు పండ్లు ఇస్తున్న నాయకులు


రామన్నపేట: వెల్లంకిలో..


ఆత్మకూరు(ఎం): వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న నాయకులు


సంస్థాన్ నారాయణపురంలో..


చౌటుప్పల్ : నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


బీబీనగర్ : గూడూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


మోటకొండూర్: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పీసీ అండ్ పీఎన్‌డీటీ చట్టంపై అవగాహన కల్పించాలి


మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ మనోహర్

భువనగిరి : పీసీ అండ్ పీఎన్‌డీటీ చట్టంపై అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఆశా నోడల్ ఆఫీసర్లు, ఫెసిలిటేటర్లకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 11 నుంచి 18వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓలు డాక్టర్ శిల్పిని, డాక్టర్ యశోద, ప్రోగ్రాం ఆఫీసర్ సాయిశోభ, రామకృష్ణ, వీణ, సుమన్ కళ్యాణ్, ఆశా నోడల్ అధికారి సత్యవతి, వసంతి, సత్యనారాయణ పాల్గొన్నారు.

యూరియా కొరత లేదు

చౌటుప్పల్ : యూరియా కొరత లేదని ఏడీఏ వెంకటేశ్వరరావు తెలిపారు. ఏఓ నాగరాజుతో కలిసి మంగళవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ గోదాంలో యూరియా నిల్వలను పరిశీలించారు. స్టాక్ రికార్డులను తనిఖీ చేశారు. ఆయన వెంట స్థానిక పీఏసీఎస్ సీఈవో ఎరుకల రమేష్, తదితరులు ఉన్నారు.

ప్లాస్టిక్ వినియోగించొద్దు

చౌటుప్పల్ : ప్లాస్టిక్ వినియోగించొద్దనిఇ మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్‌రామ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్తను ఎక్కడబడితే అక్కడ తగులబెట్టొద్దన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తయ్యేలా చూడాలన్నారు. సమావేశంలో మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, పర్యావరణ ఇంజనీర్ రేణుకుమార్, సీనియర్ అసిస్టెంట్ రఘుపతి, వార్డు ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో 307 పోలింగ్ కేంద్రాలు

భూదాన్‌పోచంపల్లి : భువనగిరి నియోజకవర్గంలో 307 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆర్డీఓ, భువనగిరి నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బీఎల్‌ఓలకు నిర్వహించిన శిక్షణా శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేవారి పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పూర్తిస్థాయి విచారణ చేపట్టిన తరువాతనే ఓటుహక్కు కల్పించాలని సూచించారు. అనంతరం జెడ్పీ జెడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజన బకాయి బిల్లులను ఇప్పించాలని నిర్వాహకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఆర్ఐ గుత్త వెంకట్‌రెడ్డి, హెచ్ఎం రాజారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతుల పరిశీలన

యాదగిరిగుట్ట: పట్టణంలోని పాత గోశాల పక్కన ఉన్న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండలంలోని బూత్ స్థాయి అధికారులకు నిర్వనిర్వహిస్తున్న శిక్షణ తరగతులను మంగళవారం అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి పరిశీలించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. ఆయన వెంట తహసీల్దార్ గణేష్, ఎంఈఓ శరత్ యామిని ఉన్నారు.

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

భువనగిరి : దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని పారిశ్రామిక వాడలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాసరి పాండు పలువురు సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు. ఉపాధ్యాయ సంఘాల పోరాటాల కమిటీ ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ముక్కెర్ల యాదయ్య, లక్ష్మీనరసింహరెడ్డి, సైదులు, మైలారం సత్తయ్య, మహేష్, నర్సిరెడ్డి, బాలరాజు, క రుణాకర్,కృష్ణారెడ్డి, జంగారెడ్డి పాల్గొన్నారు. సమ్మెకు మద్దతుగా పట్టణ కేంద్రంలో ఐలు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డి, సోమయ్య, అధ్యక్షుడు బోల్లేపల్లికుమార్, మోహన్, జగత్, శ్రీనివాస్, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

మోత్కూరు : దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు యాదగిరి, శ్రీనివాస్‌రెడ్డి, అంజయ్య, షేక్ శ్రీను, కృష్ణ, నర్సింహ పాల్గొన్నారు.

ఆలేరు : దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సమ్మెను విజయవంతం చేయాలి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పల్లె శ్రీను, నాయకులు ఉప్పలయ్య, సంపత్, ఆంజనేయులు, వెంకటేష్, చంద్రయ్య పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉప్పల ముత్యాలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం, సుల్తాన్ పురుషోత్తం, దయాకర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, కసరబోయిన సత్తయ్య, లాల్‌రెడ్డి, గుర్ర రాజమణి పాల్గొన్నారు.


మోత్కూరు : బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

చౌటుప్పల్ : దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి ఎండీ.ఇమ్రాన్, సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు బచ్చనగోని గాలయ్యలు అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించి ఏఐటీయూసీ కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, పిల్లి శంకర్, రాములు, శంకరయ్య, రమేష్, సురేష్, పరమేష్ పాల్గొన్నారు.

రామన్నపేట : దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు. మంగళవారం రామన్నపేటలో జరిగిన కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ, గొరిగె నర్సింహ, బత్తుల సత్యం, శివరాత్రి సమ్మయ్య, కందుకూరి దుర్యోధన్, పర్నా సుదర్శన్, కృష్ణ, మల్లయ్య, అంజయ్య, స్వామి, రవి, నగేష్, ఉపేందర్ పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలి

భువనగిరి : స్థానిక ఎన్నికల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ అన్నారు. మంగళవారం పట్టణంలోని సుందరయ్య భవనంలో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు కొండమడుగు నర్సింహ్మ, మాటూరి బాలరాజు, దాసరి పాండు, లక్ష్మయ్య, సురుపంగ శివలింగం,జయరాములు, దయ్యాల నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికులకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

మోత్కూరు : గీత కార్మికులకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం సమన్వయ కార్యదర్శి బొమ్మగాని నాగభూషణం డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని కేఆర్ భవన్‌లో గీత పనివారల సంఘం జిల్లా సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జెండాను ఆవిష్కరించి మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మ భిక్షం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, యానాల దామోదర్‌రెడ్డి, అన్నెపు వెంకట్, యాదయ్య, యాదగిరి, సత్యనారాయణ, బత్తిని నరేష్, శ్రీనివాస్, బీసు సత్తయ్య, వెంకటేష్, మల్లేష్, తండ యాదయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన

చౌటుప్పల్ రూరల్: మండలంలోని కొయ్యలగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను మంగళవారం ఆర్డీఓ శేఖర్‌రెడ్డి పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీఓ సందీప్‌కుమార్, ఎంపీఓ ఊట్కూరి అంజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి జలేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయించాలి

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయించాలని మండల ప్రత్యేకాధికారి పి.రవీందర్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీల కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా కార్యదర్శులు పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ సందీప్‌కుమార్, ఎంపీఓ అంజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


చౌటుప్పల్ రూరల్ : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఆర్డీఓ శేఖర్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం: మండలకేంద్రంలోని నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పనులను మంగళవారం మండల ప్రత్యేకధికారిణి జయశ్రీ పరిశీలించారు. ఆమె వెంట ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, ఎంపీవో నర్సింహ, ఏపీఎం యాదయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

చౌటుప్పల్‌రూరల్: ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని మండల ప్రత్యేకాధికారి రవీందర్ అన్నారు. మంగళవారం మండలంలోని తుప్రాన్‌పేట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీఓ సందీప్‌కుమార్, ఉపాధ్యాయులు ఉన్నారు.

బస్టాప్ నిర్మాణం పూర్తి చేయాలి

వలిగొండ : మండలకేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద అసంపూర్తిగా ఉన్న రిక్వెస్ట్ బస్టాప్ నిర్మాణం పూర్తిచేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మైసోల్ల నరేందర్, మనోజ్, సాయి, భరత్, వరుణ్, వినయ్ పాల్గొన్నారు.

సీఎం సభకు తరలిరావాలి

మోత్కూరు : ఈ నెల 14న తిరుమలగిరి మండల కేంద్రంలో నిర్వహించనున్న సీఎం రేవంత్‌రెడ్డి సభకు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్ కోరారు. మంగళవారం మోత్కూరులో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి, చింతల విజయభాస్కర్‌రెడ్డి, బద్దం నాగార్జున్‌రెడ్డి, అన్నెపు పద్మ, ముద్దం జయశ్రీ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బస్సు సౌకర్యం కల్పించాలి

ఆలేరురూరల్ : మండలంలోని గుండ్లెగూడెం నుంచి పటేల్‌గూడెం, శ్రీనివాస్‌పురం గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ మంగళవారం బీజేవైఎం ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట డిపో మేనేజర్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కంతుల శంకర్, కిషోర్, ఇుదగాని నందు తదితరులు పాల్గొన్నారు.

చేప పిల్లలు పంపిణీ చేయాలి

మోత్కూరు : మత్స్య సొసైటీలకు ఉచిత చేప పిల్లలు పంపిణీ చేయాలని పాలడుగు మత్స్య సొసైటీ ఉపాధ్యక్షుడు వెండి యాదగిరి డిమాండ్ చేశారు. మండలంలోని పాలడుగు గ్రామంలోని మత్స్య సొసైటీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం నాయకులు పిట్టల చంద్రయ్య, బరిగెల సూర్యనారాయణ, బరిగెల పుల్లయ్య, వెండి రజనీకాంత్, పిట్టల ముత్తయ్య, నిమ్మల సురేష్, లచ్చయ్య, పిట్టల నాగరాజు, బరిగెల మహేష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

వలిగొండ : మండలంలోని దాసిరెడ్డిగూడెంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని మంగళవారం సీడీపీఓ వెంకటరమణ తనిఖీ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సునీత తదితరులు ఉన్నారు.

దేశ్‌ముఖి ఎంపీటీసీ స్థానం ముసాయిదా జాబితా ప్రచురణ

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దేశ్‌ముఖి ఎంపీటీసీ పరిధిలో ఉన్న సాయినగర్ గ్రామ పంచాయతీ రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలో విలీనమైన నేపథ్యంలో మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో ముసాయిదా జాబితా ప్రచురించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ భాస్కర్ మాట్లాడుతూ ఎంపీటీసీ స్థానంపై ఏమైనా అభ్యంతరాలుంటే బుధవారం లోపు సమర్పించాలని తెలిపారు. అభ్యంతరాలను పరిశీలించి ఈ నెల 12న తుది జాబితాను ప్రచురిస్తామని ఆయన పేర్కొన్నారు.